

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 6 జనవరి 2025 3 పేజీలు

# అభివృద్ధికి ఆమడ దూరంలో పంచాయితీలు






- అప్పుల పాలవుతున్న కార్యదర్శులు
- నిమిత్తం మాత్రంగా ప్రత్యేక అధికారులు
- పంచాయితీలో నిధులు లేక అప్పుల పాలవుతున్న కార్యదర్శులు

2లో

**సూర్య రెంజల్**

గ్రామ స్థాయిలోని ప్రజల సమస్యలను పరిష్కారం చేసేందుకు గ్రామపంచాయితీలో పైసలు లేకపోవడంతో, గ్రామపంచాయితీ లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నాయి. రెంజల్ మండలంలోని 17 గ్రామపంచాయితీలో పనులు చేసేందుకు నిధులు లేకపోవడంతో రోజురోజుకు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నాయి. పంచాయితీ అభివృద్ధికి పైసలు లేకపోవడంతో, గ్రామంలోని సమస్యలను పరిష్కరించడంలో పంచాయితీ కార్యదర్శులు విఫలమవుతున్నారు.

# ఆర్టీసీ బస్సా అమ్మో

- ఉచిత ప్రయాణంతో ఇక్కట్లు
- ప్రయాణికులను రెట్టింపు చార్జీలతో దోచేస్తున్న ఆర్టీసి
- ఉచిత ప్రయాణంపై ప్రభుత్వం పునరాలోచించాలి ప్రయాణికుల ఆవేదన..!

**సూర్య ఎల్లారెడ్డి**

అత్తో పోదాం పావే మన వూరి దవాఖానకు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానాకు అంటూ ఓ సినీ గాయకుడు పాడిన ఆ పాట అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ప్రభుత్వ దవాఖానాల్లో వెక్కిరిస్తున్న సమస్యలు, రోగులకు అందుతున్న అరకొర వైద్య సేవల దుస్థితిని దృశ రూపంలో పాట రూపం లో ఎత్తిచూపారు. అప్పట్లో ఆ పాట పెను సంచలనం





సృష్టించింది..! ప్రస్తుత అర్టీసీ వ్యవస్థ ను చూస్తుంటే నాటి సర్కారు దవాఖానాల తీరుకు అద్దం పడుతుంది అని చెప్పుకోవచ్చు. ఇష్టాండుల్లో ఎటు చూసినా ప్రమాణికులు వాపోతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు ఊక్కిరి,బిక్కిరి అవుతున్నారు. సమయానికి రాని బస్సులు. టైం టేబుల్ ప్రకారం ఆయా గమ్యస్థానాలకు వెళ్ళేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల కోసం గంటల తరబడి ఎదురు చూస్తూ జస్టాండుల్లో పడిగాపులు కాస్తున్నారు. గంటల తరబడి బస్సులు రాక పోవడంతో ప్రయాణికుల రద్దీ పెరిగి ఒక్కో బస్సులో నిలబడేందుకు చోటు (మిగతా 2లో)

## రైతులు సమస్యలను అధికారుల వద్ద పరిష్కరించుకొని

# ప్రభుత్వ పథకాలను పొందండి..

- గిడ్డంగిల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య - నవీపేట్**

మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బినోల పరిధిలో గల లింగాపూర్, నాళేశ్వర్ గ్రామాలలో గ్రామానికి 150 మెట్రిక్ టన్నుల చొప్పున ఎరువుల గిడ్డంగిని 15 లక్షల కోపరేటివ్ సొసైటీ నిధులతో నిర్మించారు. ఈ యొక్క గిడ్డంగులను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు నాళేశ్వర్ గ్రామంలో (మిగతా 2లో)





# యువకుడి ప్రాణం తీసిన లోన్ యాప్

**సూర్య,లింగంపేట్**

లోన్ యాప్ లో డబ్బులు పొడ గొట్టుకొని జీవితంపై విరక్తి చెంది యువకుడు మృతి చెందిన ఘటన లింగంపేట మండలంలోని ఐలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. లింగంపేట ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగంపేట మండల కేంద్రానికి చెందిన కమ్మరి గంగరాజు 29 అనే యువకుడు (మిగతా 2లో)

# అభివృద్ధికి ఆమడ దూరంలో పంచాయతీలు...

**సూర్య రెంజల్**

రాష్ట్ర- జిల్లా ఉన్నత స్థాయి అధికారులు మాత్రం గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్థాయి కార్యదర్శులను ఆదేశించడమే కానీ, నిధులను మంజూరు చేసే ఆలోచన లేదు. నిధులు లేకపోవడంతో కార్యదర్శులు అప్పులపాలై ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని నెలల నుండి గ్రామ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న వారు విధులు నిర్వహించడమే కానీ, నిధులు లేకపోవడంతో పంచాయతీలకు రాకపోవడంతో గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో అధికారులు ఉంటున్నారు. 15వ ఆర్థిక సంవత్సరం నిధులు కూడా నెలల నుండి పంచాయతీలకు కేటాయించకపోవడం, ఎస్ఎఫ్ సి నిధులు సుమారు సంవత్సరంకు పైగా కాలం పాటు గడుస్తున్న ఇప్పటికి నిధులు మంజూరు చేయకపోవడంతో గ్రామపంచాయతీలో అస్తవ్యస్తంగా మారాయి. ఇంటి పన్నులు వసూలు చేస్తేనే, గ్రామపంచాయతీలో కార్యక్రమాలకు తూతూమంత్రంగా నిర్వహించడం జరుగుతోంది. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రత్యేక పాలను తొలగించి, సర్పంచుల నియమకాన్ని చేపడితేనే పంచాయతీలు అభివృద్ధికి నోచుకుంటాయని కార్యదర్శులు వాపోతున్నారు.అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామపంచాయతీ లు రోజురోజుకు అధ్వానంగా దీన పరిస్థితిలోకి చేరుకుంటున్నాయి. గ్రామ పంచాయతీలకు నిధులు లేక, పారిశుద్ధ కార్మికులు విధులకు రాక, వచ్చిన వారికి వేతనం లేక ఇవ్వకపోవడం, గ్రామ ప్రత్యేకాధికారుల పాలన ఉండడంతో పంచాయతీ కార్యదర్శుల పైనే రోజు రోజుకు భారమవుతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర- జిల్లా స్థాయి ఉన్నత అధికారులు నిధులను మంజూరు చేయించి గ్రామపంచాయతీలు అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరుతున్నారు. మండలంలోని గ్రామపంచాయతీలో ఎక్కడ చూసినా అభివృద్ధి లేకపోవడంతో అదే తీరు కనిపించడంతో ప్రజలు కూడా పంచాయతీ కార్యాలయాలు అంటేనే విసిగెత్తిపోతున్నారు.

# ఆర్టీసీ బస్సా అమ్మో



(మొదటి పేజీ తరువాయి)

లేనంతగా పరిమితికి మించి ప్రయాణిస్తున్నారు. సుదూర ప్రాంతాలకు వెల్లె ప్రయాణికులు కూర్చునేందుకు స్థలం లేక తప్పనిసరి పరిస్థితుల్లో గత్యంతరం లేక ఉక్కిరిబిక్కిరి అవుతూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఉచిత ప్రయాణంతో ఇక్కట్లు. పడుతున్నారు రెండు బస్సుల్లో పట్టే ప్రయాణికులను ఒకటే బస్సులో ఎక్కిస్తున్నారు దాంతో గర్భిణులకు, వృద్ధులకు, పిల్లలకు, వికలాంగులకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి, విపరీతమైన ప్రయాణికుల తాకిడికి తట్టుకోలేకపోతున్నారు, ఉచిత బస్సు ఎక్కాలంటేనే గజగజ వణికి పోతున్నారు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు, ఉచిత బస్సులంటు ప్రభుత్వం ఆ స్థానంలో లగ్జరీలను వేస్తూ డబ్బులు ప్రయాణికుల నుండి ముక్కు పిండి రెండింతలు వసూలు చేస్తున్నాయి, బస్సులో ఎక్కిన పురుష ప్రయాణికులను, మహిళా ప్రయాణికురాళ్ళు నానా రకాలుగా బూతుల మాటల్లో వర్ణించలేని భాషతో తిడుతుండడంతో పురుష ప్రయాణికులు తలలు పట్టుకుంటున్నారు అయ్యో ఈ బస్సు ఎందుకు ఎక్కాము ప్రైవేటు వాహనంలో డబ్బులు పెట్టి వెళ్ళొచ్చు కదా ఇదే డబ్బులు పెట్టి ఇతర ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నట్లు చెప్తున్నారు ఇప్పటికే పురుష ప్రయాణికులు ఆయా ప్రైవేటు వాహనాల్లో వెళ్తున్నరు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ప్రయాణికులకు ఇక్కట్లు తెచ్చిపెట్టింది. గతంలోకంటే మహిళలు అధిక సంఖ్యలో ప్రయాణిస్తుండటం ఆందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు, ఉచిత బస్సులో చుసినా 70 నుండి 50 శాతం మంది మహిళలు ఉంటే కేవలం 26 శాతం మంది మాత్రమే పురుషులు ప్రయాణిస్తున్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ ఆశయం గొప్పదైనప్పటికి దాని ఫలితంగా ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే మార్గాలను కూడా ప్రభుత్వం అన్వేషించాలని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికే పురుష ప్రయాణికులు ప్రభుత్వంపై కసి పెంచుకొని దుమ్మెత్తి పోస్తున్నారు ఆర్టీసి . నయా దోపిడికి పాల్పడుతోందని ప్రయాణికుల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. తేర మీద ఉచితాన్ని చుపుతూ తెర వెనుక దోపిడీ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మహిళలకు , ఉచిత బస్సు ప్రమాణమని చెబుతూ పురుషుల ప్రయాణ టికెట్ల ధరలను , అమాంతం పెంచేశారని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రయాణికులు అంటున్నారు ఇదే అదనుగా ఆర్టీసీ వారు, బస్సులను తగ్గించి రెండు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులను ఒకటే బస్సులో కుక్కి కుక్కి ఎక్కిస్తున్న కండక్టర్ల తీరు చూస్తే ప్రభుత్వానికి లబ్ధి చేకూరుస్తున్నారా.? లేక ప్రయాణికులకు లబ్ధి చేకూర్తున్నారా.? ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ఓట్లతో గెలిచిందనుకుంటుందేమో పురుషులం మేము సగభాగమే కదా రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పురుషుల తడాఖా చూపిస్తామని బాహటంగానే బస్టాండ్ల వద్ద, ఎక్కిన బస్సుల్లో ఆవేదనతో అంటున్నారు. ఇదేమి చోద్యం ఒక ఉచిత బస్సు వెనక , రెండు , డీలక్స్, సినీ డీలక్స్, మెట్రో డీలక్స్, సూపర్ లగ్జరీ, రాజధాని, ఇలాంటి బస్సుల్లో రెట్టింపు చార్జీలు వసూలు చేయడం అది కూడా మహిళలకు కూడా మోసం చేయడం ఎంతవరకు సమంజసం అని కొంతమంది మహిళలు ముక్కున వేలేసుకుంటున్నారు ఒక్క ఉచిత బస్సులు చూపి వెనకాల ఎన్ని బస్సులు వేయడం, ఇది సమంజసం కాదని మహిళలు తల పట్టుకుంటున్నారు, ఉచిత అని చెప్పడం ఉచితం వెనుకనే డబ్బులు లాక్కోవడం ఎంతవరకు సమంజసము చూద్దాం రేపు రాబోయే స్థానిక సంస్థల్లో మేము కాంగ్రెస్ గవర్నమెంట్ పై మా తడాఖా చూపిస్తామని ఇప్పటికే మహిళలు పిడికిలి బిగించినట్లు తెలుస్తోంది, అమ్మో ఆర్టిసా ,మజాకా , అధికంగా కిరాయిలు ,వసూలు చెయ్యడం లో రాష్టం ముందుందా..? ప్రయాణికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సు ఎక్కాలంటేనే ప్రయాణికులు జంకుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఒకసారి పునరాలోచించాలని కోరుతున్నారు..

# వేతనలు పెంచాలని మున్సిపల్ కార్మికులు రెండో రోజు సమ్మె

**సూర్య కామారెడ్డి**

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని . కార్మికులు చేస్తున్న ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు రెండో రోజు సమ్మె కొనసాగించారు .ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఈరోజు పచ్చదనం పరిశుభ్రత ఉంటుందంటే వారు పనులు మానివేస్తే కామారెడ్డి అస్తవ్యస్తమవుతుందని వారు హెచ్చరించారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రోజున కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో కలిసి దీక్షకు పూనుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి %ఎ%. రాజనర్సు %ఎ౯%. మహిబూబ్ మాట్లాడుతూ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎన్ఎమ్ఆర్, ఫిక్స్ ఢ్ ఫే, తదితర పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, రెండవ పిఆర్సి లో కనీస వేతనం రూ.26,000/- లుగా నిర్ణయించాలని, ఆలోపు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నట్లుగా రూ.21,000/- ల వేతనం అమలు చేయాలని, కేటగిరీల వారిగా వేతనాలు ఇవ్వాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ లలో జరుగుతున్న అవకతవకలను నివారించాలని, కార్మికులందరికీ వారాంతపు సెలవులను మరియు లేబర్ డిపార్ట్మెంట్ ప్రతిపాదించిన జాతీయ సెలవులన్నింటిని కార్మికులందరికీ వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో , కార్మికుల వయస్సు పైబడిన, అనారోగ్యానికి గురైన, చనిపోయిన కార్మికుల స్థానంలో వారి వారసులకే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.పై సమస్యల పరిష్కారం కోరుతూ నేటితో 48 గంటల పాటు సమ్మె పూర్తవుతుందని అన్నారు. జనవరి 6వ తేదీన కలెక్టరేట్ ముట్టడికి కార్మికులంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.




# రైతులు సమస్యలను అధికారుల వద్ద పరిష్కరించుకొని ప్రభుత్వ పథకాలను పొందండి..

(మొదటి పేజీ తరువాయి)

గల శివాలయం కెళ్ళి పూజలు నిర్వహించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు గ్రామంలో ఉన్న సమస్యలను తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి వెటర్నరీ డాక్టరు ఏర్పాటుకు, స్కూలు గదినిర్మానానికి 7 లక్షలు, వివేకానంద గ్రంథాలయనికి గది ఏర్పాటుకు సుముఖం వ్యక్తం చేశారు. శివాలయం వద్ద కోనేరు పునరుద్ధరణకు ఎండోమెంట్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు సంఘం పరిధిలో 127 మంది రైతులకు రైతుబంధు రాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆయన అగ్రికల్చర్ సెక్రటరీ తో మాట్లాడి సమస్యను పరిష్కరించా లని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల సౌకర్యార్థం లింగాపూర్, నాళేశ్వర్ గ్రామాలలో ఎరువుల గిడ్డంగులు ఏర్పాటు చేసినందుకు అధ్యక్షుడితో పాటు పాలకవరాన్ని అభినందించారు. వెటర్నరీ డాక్టర్ ను ఏర్పాటు చేయిస్తానని. గ్రామానికి వెళ్లే రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని రోడ్డు కూడా తొందరలోనే పూర్తవుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన గదులు నిర్మాణానికి 7 లక్షలు మంజూరుతో పాటు గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. రైతులకు సంబంధించి రైతుబంధు రైతు భరోసా లాంటి పథకాలు రాకపోవడానికి సాంకేతిక సమస్యలే కారణమని వీటిని సరి చేయమని తాహసిల్దార్ ను ఆదేశించానని రైతులు తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి సరి చేసుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్, డిసిఓ శ్రీనివాస్, సొసైటీ వైస్ చైర్మన్ బాబా ఆశమొద్దీన్, బాల్ రాజ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, సొసైటీ పాలక వర్గ సభ్యులతో పాటు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణంలో బస్టాండ్ ఆవరణలో కొందరు యువకులను ట్రాఫిక్ పోలీసులు వాహనాలపై వెళున్న వారిని బ్రీత్ అనలైజర్ టెస్ట్ లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూమద్యం సేవించి వాహనాలు నడిపితే జర్మానాలు తప్పవని ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ అన్నారు. అంతేకాకుండా తమ కుటుంబాలకు ఇబ్బందులకు గురి చేసిన వారం అవుతామని అది ప్రతి ఒక్కరూ ఆలోచించి మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. అంతేకాకుండా త్రిబుల్ రైడింగ్, మైనర్లకు వాహనాలు ఇచ్చిన, తిప్పిన పేరెంట్స్ కూడా భారీ జరిమానాలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# టోల్ ప్లాజాల వద్ద రవాణా శాఖ అధికారుల రోడ్డు భద్రతపై అవగాహన

**సూర్య కామారెడ్డి**



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆదివారం నాడు భిక్కనూరు టోల్ ప్లాజా మరియు పిట్లం టోల్ ప్లాజావద్ద వాహనాలకు రేడియం రిఫ్లెక్టివ్ టేప్ అమర్చడం జరిగిందని రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాత్రి వేళలో ముందుగల వాహనాలను గుర్తించి ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి వాహదారులందరు వీటిని అమర్చుకోవాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారి యు.సుభాష్, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారి కె. బిక్షపతి, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్స్, మరియు హోమ్ గార్డ్స్ పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణం తీసిన లోన్ యాప్

(మొదటి పేజీ తరువాయి)

భార్య సోనీ, కూతురు ఆధార్ కార్డు కోసం తన తల్లి గారి ఇంటికి ఐలాపూర్ వెళ్ళాడు.ఈనెల 4 న రాత్రి రెండు గంటలకు అనసూయమ్మ లేచి చూడగా గంగరాజు కనబడక పోయేసరికి చుట్టు పక్కల ప్రాంతంలో బంధువుల వద్ద వెతికిన సమాచారం తెలియక పోవడంతో లింగంపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. గురించి వెతుకుతుండగా ఐలాపూర్ చెరువు కట్టపై చెప్పులు కనబడగా అనుమానంతో చెరువులో వెతుకగా గంగరాజు మృతి దేహం ఐలాపూర్ చెరువులో లభ్యమైందని కుటుంబ సభ్యులు తెలిపారు.మృతునికి ఒక కూతురు కలదన్నారు. తల్లి అనసూయమ్మ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించమని ఎస్సై పేర్కొన్నారు.

# అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

**సూర్య, కామారెడ్డి క్రైం**



కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించమంటే జిల్లాలో కామారెడ్డి ఎస్ ఎస్ నగర్ ఎల్లారెడ్డి బాన్సువాడ పిట్లం బిచ్కుంద కార్మికులను పెరిగిన రేట్లను అడుగుతే అరెస్టు చేశారని జిల్లా పాలక యంత్రాంగం పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును హమాలీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయమైన సమస్య కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తే అరెస్టులు చేయడం సరికాదన్నారు.ఈ అరెస్టుతో సివిల్ సప్లై హమాలీల ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ సిపిఐ సీనియర్ నాయకులు మాజీ ప్రముఖ న్యాయవాది వి ఎల్ నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై హమాలీలు గత ఐదు రోజులుగా ఎగుమతి దిగుమతి రేట్లు ఇవ్వాలని ఏరియాస్ ఇవ్వాలని జిల్లాలో సొంత గోధుమ నిర్మించాలని ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సివిల్ సప్లై హమాలీల మూడు సంవత్సరాలుగా పెరుగుతున్న ధరలు కనుగొనంగా గతంలో ఒప్పందం అయినా 29 రూపాయలను,సివిల్ సప్లై హమాలీలకు జీవో ఇవ్వాలని ప్రమాదవ శాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలని 55 60 సంవత్సరాలు నిండిన కార్మికులు కనీస పెన్షన్ ఇవ్వాలని డిమాండ్లతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో మరియు సివిల్ సప్లై హైదరాబాద్ కమిషనర్ చౌహాన్ చర్చలు జరపడం జరిగింది. అయినా ప్రభుత్వం పట్టించుకోకుండా పోలీస్ యంత్రాంగాన్ని పెట్టి కార్మికులను ఏఐటీయూసీ జిల్లా నాయకులను అరెస్టు చేయడం ఏవైనా చర్యని ఆయన అన్నారు శాంతియుతంగా కామారెడ్డి ఆడియో ఆఫీస్ ముందు ఆందోళన చేస్తున్న కార్మికులను రెచ్చగొట్టి గోదాములు తెరచి బీహార్ మహారాష్ట్ర ఒరిస్సా కార్మికులను తెప్పించి లారీలల్లో లోడ్ చేస్తున్నారని తెలుసుకొని గోదాముల వద్దకు చేరుకున్న సివిల్ సప్లై హమాలీ నాయకులను ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులను కార్యదర్శులు అరెస్టు చేసి బిట్నూర్ పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది ఇప్పటికైనా అరెస్టులతోటి కార్మిక ఉద్యమాన్ని ఆపలేరని రెండు సంవత్సరాలకు ఓసారి ఎగుమతి దిగు మతి రేట్లు పైన చెప్పినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల రేపు సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముం దు జిల్లాలో ఉన్నటువంటి కార్మికులంతా సమస్య లు పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్ సివిల్ సప్లై హమాలి గౌరవాధ్యక్షులు ఎల్ దశరథ్ సివిల్ సప్లై హమాలీ నాయకులు బీరయ్య బాజీ కృష్ణ సంపత్ శ్రీనివాస్ భీమయ్య గంగరాజు మహేష్ ప్రవీణ్ ఎల్లేశం సాయిలు రాజశేఖర్ ప్రసాదు బాలమల్లు పద్మ అరెస్టు చేసి బిక్నూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యములో రాష్ట్ర అధ్యక్షుడికి ఘన సన్మానం

**సూర్య. బీర్కూర్.**



ఎస్సీ ఎస్టీ వర్కింగ్ అధ్యక్షులుగా ఎన్నికైన కాదేపురం గంగన్నకు బీర్కూరు మండల జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ లో ఘనంగా సన్మానించారు.మారుమూల గ్రామం నుండి ఒక మండల స్థాయి రిపోర్టర్ గా పనిచేస్తూ రాష్ట్ర సంఘానికి అధ్యక్షునిగా ఎదగడం ఎంతో అభినందనీయమని ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు.మండల అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ మాతో పనిచేస్తున్న రిపోర్టర్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదగడం గొప్ప విషయమని రాబోవు రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టి మీడియా అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.ఈ కార్యాక్రమములో మీడియా సభ్యులు, గణేష్,గంగాధర్,రవి,గంగ రాజులు, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్‌లో మెడల్ సాధించిన కామారెడ్డి జిల్లా వాసులు

**సూర్య కామారెడ్డి**



రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో ప్రతిభ కనబరిచిన కామారెడ్డి జిల్లా వాసులు శనివారం రోజున రంగారెడ్డి జిల్లాలో జరిగినటువంటి అథ్లెటిక్ పోటీలలో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు గోల్డ్,సిల్వర్, బ్రౌన్,మెడల్స్ సాధించడం జరిగిందని జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు రంజిత్ మోహన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి నరేష్ గార్లు ఒక ప్రకటనలో తెలిపారు. గోల్డ్ మెడల్ ఏ నవీన్ రెడ్డి, సతీష్ రెడ్డి,చంద్రశేఖర్, జి సునీల్ రెడ్డి ఓ దినేష్, బ్రౌన్ ఎండి అతికుల్లా డి నరేందర్ ఏ హరీష్ మెడల్స్ సాధించినటువంటి క్రీడాకారులకు అధ్యక్షులు రంజిత్ మోహన్ గౌరవ అధ్యక్షులు రాజన్న, ప్రధాన కార్యదర్శి నరేష్ అసోసియేట్ సభ్యులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ప్రజల పక్షం నిలిచిన పాత్రికేయుడు దయానంద్ రావు

**సూర్య కామారెడ్డి క్రైం**



ప్రజల పక్షం నిలిచిన పాత్రికేయుడు దయానంద్ రావుఅనక పలువురు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆదివారం.దయానంద రావు సంస్మరణ సభ స్థానిక, కర్షక్ బి.ఎడ్ కాలేజీలో జరిగింది. ఈ సమావేశానికి కుటుంబ సభ్యులు, మిత్రులు, పాత్రికేయులు హాజరయ్యారు. దయానందరావుతో వ్యక్తిగత అనుబంధాన్ని, ఆయన సామాజిక కృషినీ వక్తలు ప్రస్తావించారు. కామారెడ్డిలో జరిగిన సారా వ్యతిరేక పోరాటం వంటి అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన పాత్రను మిత్రులు గుర్తుచేసుకున్నారు. దయానంద్ జ్ఞాపకాలను సజీవంగా ఉంచేందుకు ప్రతి ఏడాది అవగాహన కార్యక్రమాన్ని జరపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

### - ఏఎస్ఐ రాములు

**సూర్య పెద్దకోడప్ గల్**



మండలంలోని బేగంపూర్ చౌరస్తా వద్ద ఆదివారం రోజున ఏఎస్ఐ రాములు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరోడ్డు భద్రత అందరి బాధ్యతని, రోడ్డు నిబంధనలపై ప్రతిఒక్కరికీఅవగాహనపెంపొందించడం కోసమే ప్రతి ఏడాది వారోత్సవాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా పోలీసు, రవాణా శాఖాధికారులు సయుక్తంగా హెల్మెట్ ధరించక పోవడం,అతివేగం,నిర్లక్ష్యం,మద్యం సేవించడం,సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలోహైవే ఆక్సిడెంట్ మేనేజర్ సౌర ప్రతాప్, పోలీస్ సిబ్బంది సాయి శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే రికవరి చేయాలి

**సూర్య మాక్లూర్**



గత ప్రభుత్వ హయంలో ప్రైవేట్ వెంచర్ కీ ఇచ్చిన 10 కోట్ల రూపాయలను వెంటనే రికవరీ చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్ డిమాండ్ చేశారు.మండలంలోని మాణిక్ భండారు గ్రామంలో గల గంద్ర వెంచర్ లో 10 కోట్ల రూపాయల సొమ్ముతో వెంచర్లో బ్రిడ్జీలు నిర్మించారు.10 కోట్ల రూపాయలను ప్రభుత్వం వెంటనే రికవరీ చేయాలని అన్నారు.ప్రభుత్వ సొమ్ముతో వెంచర్లో బ్రిడ్జిలు నిర్మించడం సిగ్గుచేటని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉషాన్న,పోతన్న,అబ్బయ్య,పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన లక్ష్మీనారాయణకు ఘన సన్మానం

**సూర్య కామారెడ్డి**



45 సంవత్సరాలు దాటిన గచ్చి బౌలి స్టేడియంలో పది కిలోమీటర్ల రన్నింగ్ విభాగంలో రెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన గెరిగంటి లక్ష్మీనారాయణ పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు నాలుగో స్థానం దక్కినందుకు కామారెడ్డి జిల్లా కు గౌరవం దక్కినందుకు సందర్భంగా పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు కౌన్సిలర్లు పిట్ల వేణు మాజీ కౌన్సిలర్ మాసుల లక్ష్మీనారాయణ ప్రతినిధులు సందర్భంగా ఆయనకు ఘనంగా సన్మానించారు.

## భవన నిర్మాణ కార్మికులకు. రక్త పరీక్షలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని వెంకటపురం (అగ్రహారం) గ్రామంలో ఆదివారం భవన నిర్మాణ కార్మికులకు రక్త పరీక్షలు నిర్వహించారు భవన నిర్మాణ కార్మిక సంఘం. ఎల్లారెడ్డి మండల కమిటీ. అధ్యక్షులు. మర్లు సాయిబాబు. మాట్లాడుతూ. ప్రతి కార్మికునికి.రక్త పరీక్షలు. నిర్వహిస్తారని ఈ రక్త పరీక్షలను భవన నిర్మాణ కార్మికులు తదితర కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ ,భాను, గంగారాం, సంపత్, తో పాటు తదితర కార్మికులు పాల్గొన్నారు

## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య రెంజల్**

పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో స్థావరంపై దాడి చేసినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఎస్సై కథనం మేరకు రెంజల్ మండల కేంద్రంలోని సొసైటీ గోదాం వెనకాల పేకాట ఆడుతున్న స్థావరంపై దాడి చేసి ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాటరాయుళ్ల నుండి 9400 నగదును, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పేకాట రాయుళ్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## ఎంపీ సురేష్ షెట్కార్ కు వినతి

**సూర్య, కామారెడ్డి క్రైం**



మండల అభివృద్ధికి కృషి చేయాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ కు వినతి పత్రం అందజేశారు. మండలానికి ఎంపీ నిధులను కేటాయించి మండలాభివృద్ధికి కృషి చేయాలని ఆదివారం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జి రెడ్డి మహేందర్ రెడ్డి ల ఆద్వర్యంలో ఆయనను కలిసి ప్రత్యేకంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, మండలంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధి తో పాటు, మండల అభివృద్ధికి నిధులు కేటాయించి కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల వాసులు నా రెడ్డి మహిపాల్ రెడ్డి, బండి పోచయ్య, సుద్దాల లింగం,టంకరి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## వినయ్ రెడ్డీని కలిసిన నాయకులు

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి నీ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే తమ గ్రామానికీ నిధులు మంజూరు చేయాలని కోరారు.వినయ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలో నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు.అలాగే ఇటీవలే ఆర్మూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నికైన బైండ్ల ప్రశాంత్ కీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో షబ్బీర్, గంగాధర్,బోజన్న,కంఠం రమేష్,శేఖర్,కాశీరం పాల్గొన్నారు.